# అడల్ట్స్ ఓన్లీ కథ



## శృంగార రసోత్సవం

**నౌండ్ల శ్రీనివాసు**

శృంగార తల్పం మల్లెపూలతో స్వాగతి స్తోంది.

అవిశ్రాంత శూన్యంలోని నిశ్శ బ్దంలా గదిలోకి నలుమూలల నుంచి వినిపిస్తున్న సంగీత తరంగాలు ఇద్దరి హృదయాల్ని రతీమన్మథ పారవ శ్యంలో తేలియాడిస్తున్నాయి.

మైకంగా నవ్వుతూ పడక మీద వెల్ల కిలా వాలిపోయింది శ్రావణి.

ఆమె పైకి ఆత్రంగా చేరుకున్నాడు అర్జున్.

''ఈరోజు ఏం నేర్పుతున్నావ్?'' చిలిపిగా అడి గాడతడు.

''ఊ...'' అంటూ అతని నడుం చుట్టూ గాఢంగా చేతులు పెనవేసి ''పరావృత్తక బంధం'' అని చెప్పిందామె.

''అది చాలా కష్టమయిందని చెప్పావుగా''

''ప్రాక్టీస్ మేక్స్ సెక్స్ ఫర్ఫెక్ట్'' ఆహ్లాదంగా నవ్విందామె.


''పరావృత్తక బంధం'' కొంటెగా నవ్వాడతడు.

ఆమె లేచి కూర్చొని అతన్ని తన ఒడిలో పడు కోబెట్టుకుంది.

సుతారంగా తన సన్నని చేతివేళ్ళను అతని జుత్తు లోకి జొనిపి దువ్వుతూ చెప్పిందామె. పరావృత్తక బంధం గురించి ఆమె థియరీగా చెప్పిందంతా ఎంతో శ్రద్ధగా విన్నాడతడు.

భార్య కామశాస్త్రం చెబితే వినడంలో ఎక్కడా అతనికి పురుషాహంకారం అడ్డురాదు. అది రోజూ జరిగే శృంగారాభ్యాసన... ఎంతో కసి, ధీరోదాత్తత వున్న అతడు ఆమె శృంగారం బోధిస్తుంటే, పౌర్ణమి రేయిలో చంద్రుడే అవుతాడు.

థియరీ చెప్పడం అయ్యాక ప్రి-ప్రాక్టీస్ మొద లుపెట్టిందామె.



''ఇది నెమ్మదిగా ప్రాక్టీస్ చెయ్యాలి. ఏమాత్రం తొందరపడ వద్దు'' అంటూ మరోసారి అతనికి గుర్తుచేసి- తన వీపును వెనకా ల్నుంచి హత్తుకొమ్మని చెప్పింది.

ఆమె చెప్పినట్లుగానే ఆమెను వెనకాల్నుంచి గాఢంగా కౌగిలించు కొన్నాడు. అంతటితో ఆగలేదతని చర్య.

తనను తాను నిగ్రహించుకోవడా నికి ప్రయత్నం చేస్తూనే మధుర పులకాంకుర పంకజమైపోయింద తని శృంగార చేష్టల్లో.

అతడు తన్మయంగా ఆమె మెడ వంపులో చుంబించాడు.

మధుమాసమై ఆమె మనసంతా విరబూస్తుంటే.. కన్నులను అర మోడ్చింది. హేమంతమై మేనంతా వణికిపోయింది.

''ఏయ్... ఎలా చెప్పు ఇలా అయితే? నేర్చుకునేప్పుడు నిగ్రహం కావాలని చెప్పానుగా'' అతి ప్రయ త్నంగా అతని చర్యల్లోంచి తేరుకుం దామె.

''ఊహు.. ఏం చేయను? నానుంచి కావడం లేదు..'' అంటూన్న అతన్ని వారించడానికి ప్రయత్నించిందామె.

''ప్లీజ్..''

చిన్నగా నవ్వుతూనే ఇక అతనికి



ఎదురు చెప్పకుండా అనుకూలవతియై- తనలోని అణువణువు అర్పించిందతనికి.

'భార్యాభర్తలు చెరో సగమైతేనే శృంగారం, శృంగారమవుతుంది.. అది కలతలు లేని కాపురానికి గోపురమవుతుంది.'

అది ఆమెకు పన్నెండేళ్ళ ప్రాయంలో ఏర్పడిన అభిప్రాయం. లేత వయస్సులోనే వాటిని గురించి తెలుసుకొని- తన భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన అవసరాన్ని శ్రావణికి తన తల్లి జీవితం చెప్పింది.

విఫలమైన తన తల్లి వైవాహిక జీవితం ఆమెను 'కామశాస్త్రం' నేర్చుకోడానికి ప్రేరేపించింది.

ప్రతి చీకటి చాటున తన తండ్రి చేతుల్లో తన తల్లి అనుభవించిన వేదన తాలూకు శబ్దాలు ఇంకా ఆమె చెవుల్లో కఠోరంగా ధ్వనిస్తూనే వున్నాయి.

తను కామశాస్త్ర ప్రావీణ్యురాలు అనే విషయం, అది నేర్చుకోవడానికి గల కారణాలు, నేర్చుకునేప్పుడు పడిన కష్టాలు... అన్నీ ఆరునెలల క్రితం జరిగిన తన తొలిరేయిలోనే అర్జున్‌తో చెప్పింది శ్రావణి.

★ ★ ★

శ్రావణి ఉన్నత కుటుంబంలోనే పుట్టింది.

ఆమె తండ్రి శరత్‌కుమార్ పెద్ద వ్యాపారవేత్త. ఆమె తల్లి రాధిక కెమిస్ట్రీలో పి.జి. చేసింది. అంత పెద్ద చదువు చదవడమే ఆమె చేసిన తప్పేమో అనిపిస్తుంది శ్రావణికి.

రాధికను పెళ్లి చేసుకోవడానికి శరత్ ఇష్టపడిన విషయాల్లో ఆమె బాగా చదువుకుంది అనేది కూడా ఓ కారణం.

శ్రావణికి ఆరేళ్ళ వయసు వున్నప్పటి నుండి తన తల్లి దాంపత్య జీవితం గురించి బాగా జ్ఞాపకం. తన తండ్రి రాత్రుళ్లు తన తల్లిని నోటికి వచ్చినట్లుగా తిట్టడం, నిర్దాక్షిణ్యంగా హింసించడం చూస్తూ వెక్కి వెక్కి ఏడ్చేది ఆమె.

తన తల్లితో అతడెందుకలా ప్రవర్తిస్తాడో ఊహించే శక్తి అప్పటి ఆమె పసి హృదయానికి లేదు. తండ్రి క్రూర ప్రవర్తన వల్ల అతడంటే ఆమెకు విపరీతమైన భయం ఏర్పడింది.

అతడెప్పుడైనా దగ్గరకు తీసుకున్నా అతని చెంత వుండటానికి వణికిపోయేదామె.

శ్రావణికి ఎనిమిదేళ్ళ వయసు వచ్చేప్పటికి ఆమె కోసం ప్రత్యేకంగా ఓ గది ఏర్పాటుచేశాడు శరత్.

అన్నాళ్ళు తన తల్లి ప్రక్కనే పడుకునే తనకో గదిని ప్రత్యేకంగా ఎందుకు ఏర్పాటుచేశారో అర్థం చేసుకోవడానికి ఎన్నో రోజుల సమయం పట్టలేదామెకు.

రాత్రంతా తన ఒంటరి గదిలో భయం భయంగా గడిచిపోయేది. ఒక్కోసారి అమ్మ దగ్గరికి వెళ్ళి పడుకోవాలనిపించేది. కానీ, తండ్రి గుర్తుకు వస్తూనే తలుపు తట్టడానికి భయంతో వణికిపోయేది.

ఓ రాత్రి కడుపులో నొప్పి మొదలయింది శ్రావణికి. నొప్పి భరించలేక అమ్మ దగ్గరికి వెళ్ళాలనుకుంది ఆమె. నెమ్మదిగా తన గది తలుపు తెరుచుకొని వాళ్ళ గది దగ్గరకు వెళ్ళింది.

కానీ.. అప్పటికే నాన్న అమ్మను కోపంగా తిడుతున్నట్లుగా గదిలో నుంచి మాటలు వినిపిస్తున్నాయి.

''పి.జి. దాకా చదివావ్. ఏం లాభం? మొగుడ్ని సుఖపెట్టడం ఎలాగో కూడా తెలీదు. ఛీ ఛీ!'' అంటూ ఇష్టం వచ్చినట్లుగా అరుస్తున్నాడతడు.

అతడు కోపగించుకొని తిడుతుంటే నిస్సహాయంగా తన తల్లి ఏడవడం చిన్నగా వినిపిస్తుంది. తన తల్లి పడుతున్న మానసిక వేదన ముందు ఆమె కడుపునొప్పి ఎప్పుడో మటుమాయం అయిపోయింది.

శ్రావణి జీవితంలో మార్పులు తెచ్చిన ఆలోచనలన్నీ అదే రాత్రి ఆమె చుట్టూ ముసురుకున్నాయి.

స్కూల్ స్టడీస్‌తో జీవితం హాయిగా గడపలేం. అందుకు వేరే చదువులు వున్నాయి. అవే తను చదవాలి...

★ ★ ★

శ్రావణికి పదమూడవ యేట స్త్రీత్వం వచ్చింది. తను చదవాల్సిన చదువు ప్రారంభం చేయడానికి తగిన వయసు అది.

తనకు కావలసిన పుస్తకాలు రహస్యంగా సేకరించుకుందామె.

ఒంటరిగా రాత్రుళ్ళు తన గదిలో కూర్చొని చదవడం సాగించింది. ప్రాచీన కామశాస్త్ర పుస్తకాలు మొదలుకొని ఆధునికంగా వచ్చిన ఎన్నెన్నో సెక్స్ ఎడ్యుకేషన్ పుస్తకాలు చదివిందామె.

స్కూల్లో తప్ప పాఠ్యపుస్తకాల మొహం చూసేదే కాదు.

అవి టెన్త్‌క్లాసు చదువుతున్న రోజులు. మంచి మార్కులు రావాలనే ఒత్తిడి అటు టీచర్స్ దగ్గర్నుండి, ఇటు తండ్రి దగ్గర్నుండి కూడా ఎక్కువ కాసాగింది.

ఓరోజు ప్రొద్దున్న ఆఫీసుకు వెళ్తూ ఆమెను మార్కుల విషయం అడిగాడు శరత్.

ప్రోగ్రెస్ కార్డు చూపించిందామె.

అన్ని సబ్జెక్టుల్లో చాలా తక్కువగా వచ్చాయి మార్కులు.

''ఎందుకిలా జరుగుతుంది.. సరిగ్గా చదవడం

## ఆకర్షణ

**కొంతమంది తారల ఆకర్షణని కంపెనీలు బాగా సొమ్ముచేసుకుంటాయి. సినిమా ఛాన్సులు, సక్సెస్‌లు వారి ఖాతాలో ఎలా ఉన్నా వారిని తమ బ్రాండ్ అంబాసిడర్స్‌గా మార్చుకుంటాయి. ఇప్పుడు సుస్మితాసేన్ టాగ్ కంపెనీకి అంబాసిడర్‌గా నియమితురాలైంది. ఢిల్లీలోని గోల్ఫ్ మైదానంలో ఆమె చురుగ్గా తిరుగుతూ కన్పించింది. ఈమెతో పాటూ మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్ కూడా జతకలిశాడు. 'సినిమాల్లో నటించినదానితో సమానంగా ఎంజాయ్ చేస్తున్నా' అంటోంది సుస్మితా. ఈ ఉత్పత్తులకి ప్రేక్షకుల ఇష్టాయిష్టాలతో సంబంధం లేదు కదా!**

లేదా?'' కరుగ్గానే అడిగాడు శరత్‌కుమార్.

సమాధానం ఏమీ చెప్పకుండానే మౌనంగా వుండిపోయింది శ్రావణి.

''యాన్యువల్ ఎగ్జామ్స్‌లో ఫైవ్ హండ్రెడ్ మార్క్స్ క్రాస్ కావాలి. అలా అయితే నీ ఫోటో గ్రాఫ్ పేపర్లో వస్తుంది. అలా కాకున్నా కూడా నీ ఫోటోను పేపర్లో వేయించుతాను, నువ్వు పోయినట్లు'' అంటూ హెచ్చరింపుగా చెప్పి చకచకా వెళ్ళిపోయాడు.

శ్రావణి తండ్రి వార్నింగ్‌నేం పెద్దగా పట్టించుకోలేదు. స్కూల్ చదువుల విషయంలో శ్రద్ధ చూపకూడదనే నిర్ణయించుకుందామె.

చదువుల పైన ఎక్కువ ధ్యాస చూపించడం లేదని ఆమెను ఓసారి తల్లి కూడా సున్నితంగా మందలించింది.

## కొండంత ఆనందం

**కూతురు ఎంతో ఎత్తుకి ఎదిగిపోతుంటే తల్లి ఎంతో సంతోషిస్తుంది. అవును ఇప్పుడు హేమమాలినీ ఈ స్థితిలోనే ఉంది. 'మై ఐసా హి హూఁ' చిత్రంలో ఈషా నటన చాలా బాగుందని కితాబులిస్తోంది తల్లి హేమమాలిని. మొన్నా మధ్య ఈ చిత్రం ప్రీమియర్‌కి హాజరైన హేమ కూతురిని అభినందిస్తూనే ఉందిట. 'ఈ చిత్రం నాకు మంచి పేరు తెస్తుంది. నా తల్లి దీవెన నాకు కొండంత అండ' అంటోంది ఈషా. కాకి పిల్ల కాకికి ముద్దు అన్నట్టుంది కదూ వరస చూస్తుంటే!**

''ఎందుకమ్మా ఈ చదువులు? చదువుకున్నంత మాత్రాన నువ్వు సుఖంగా వున్నావా చెప్పు?'' తల్లి అడిగిందానికి సమాధానంగా సూటిగా ప్రశ్నించిందామె.

రాధిక వెక్కి వెక్కి ఏడవడం ఒక్కటే తక్కువ. ఆమె కళ్ళు దుర్దినం నాటి మేఘావృతాలే అయ్యాయి. ఆ క్షణం శ్రావణి తన స్నేహితురాలే అయివుంటే తన వేదన అంతా ఆమెకు చెప్పివుండేది. తను తల్లి కావడం వల్ల నోరు విప్పలేక లోలోపలే శోకాగ్నితో రగిలిపోయిందామె.

టెన్త్‌క్లాసు పరీక్షలు అయిపోయి ఫలితాలు వచ్చాయి.

యావరేజ్ మార్కులతో ప్యాసయింది శ్రావణి.

శరత్ అది సహించలేకపోయాడు. కోపంతో చిందులు తొక్కాడు. చేయి చేసుకున్నాడు.

శ్రావణి కాస్తయినా బాధపడలేదు. తన తండ్రి అజ్ఞానానికి నవ్వుకుందామె.

★ ★ ★

దాంపత్యంలో శృంగారం భార్యాభర్తలు ఇద్దరూ సమానంగా అనుభవించాల్సింది. అలా అయితేనే ప్రతిరేయి ఓ శృంగార రసోత్సవం.

తను నేర్చిన 'కామశాస్త్రం' అర్జున్‌కు కూడా నేర్పడం ఎంతో అవసరం అనిపించి, అదే అతనితో అంది శ్రావణి.

అందుకతడు అంగీకరిస్తాడో లేదో అని మొదట సందేహించింది. అతడి పురుషాహంకారం అడ్డువస్తుందేమో అని అనుకుంది. కానీ ఆమె చెప్పింది విన్నాక అతడు వెంటనే అంగీకరించాడు. భార్య నుండి శృంగారం నేర్చుకోవడంలో ఎంతో థ్రిల్ వుంటుందనిపించిందతనికి.

ఒక్కో భంగిమ గురించి అద్భుతంగా విశ్లేషిస్తూ, ప్రత్యక్షంగా అనుభూతి చూపిస్తుంటే.. తనో గొప్ప అదృష్టవంతుడని భావించేవాడు.

అప్పుడప్పుడు ఆమె 'థియరీ'గా చెబుతుంటేనే అతడు నిగ్రహం కోల్పోతుంటాడు. అతనికి అలాంటి స్థితిలో ఓ సందేహం కలిగింది.

''ఇవన్నీ నేర్చుకునేప్పుడు నీకు మనసెలా ఆగేది? ఎప్పుడూ ఆ అనుభవం రుచి చూడాలనిపించలేదా?'' అడిగాడతడు.

ఆమె చిన్నగా నవ్వింది.

''చాలాసార్లు అనిపించింది. మొదట్లో శరీరం కోరికలతో దహించుకుపోయేది. ఎంతగా నిగ్రహించుకోవాలని ప్రయత్నించినా మనసు వినేది కాదు.

నాకు పదహారేళ్ళ వయసు వున్నప్పుడు మా వీధిలో వుండే ఓ అబ్బాయి నామీద చాలా ఇంట్రెస్టు చూపించేవాడు. నేను ఎక్కడికి వెళ్ళినా ఫాలో అయ్యేవాడు. క్రమంగా నాక్కూడా అతడు అంటే ఇంట్రెస్టు పెరిగింది. దానిక్కారణం నాలోని కోరికలే కావచ్చు.

ఉన్నట్టుండి ఓరోజు సాయంత్రం వాళ్ళింటికి రమ్మని సైగ చేసి చెప్పాడు. నాకూ వెళ్ళాలనిపించింది. కానీ ఏదో భయం. వెళ్ళితే ఏం జరుగుతుందో నాకు తెలుసు. నాక్కావలసింది కూడా అదే అనిపించింది. అయినా, ఏదో భయం. చివరికి వాళ్ళింటికి వెళ్ళడానికే నిశ్చయించుకున్నాను.

వెళ్ళడానికి రెడీ అవుతూ స్నానం చేయడానికి బాత్‌రూం లోనికి వెళ్ళాను. అందులోని నిలువెత్తు అద్దంలో నన్ను నేను చూసుకుంటూ వుండిపోయాను. చాలా అందంగా కనిపిస్తున్నాను నాకు నేను. నాకు ఊహ తెలిసిన నాటినుండి ఎంతో అపురూపంగా చూసుకున్న అందం నాది. అలాంటి అందం ఎవరో ఓ అనామకుడికి ఏదో వివశిత క్షణంలో అర్పించడం సమంజసమేనా? అనిపించింది. నాలో అప్పుడు కలిగిన విచక్షణా భావం మళ్ళీ జీవితంలో నీ కౌగిలి చేరేవరకు నీ దానిలాగే వుండేలా చేసింది.''

అతడామె చెప్పిందంతా ఎంతో ఆసక్తిగా, ఎక్కడా ఆమెను అనుమానించకుండా విన్నాడు.

''యవ్వనంలో కోరికలు సహజం. కానీ, కోరికలకు లొంగిపోతే యవ్వనం, జీవితం కూడా కోల్పోయినట్లే. ఇరవయ్యేళ్ళుగా ఎంతో అపురూపంగా దాచుకున్న నా స్త్రీతనం నీకోసం, కేవలం నీకోసం మాత్రమే!'' అతని గుండెతో తన గుండెను కలిపి హృదయ భావుకంగా చెప్పిందామె.

★ ★ ★

''ఈ రోజుతో నా టీచింగ్ అయిపోయింది''

''అప్పుడేనా?''

''ఇంకా నేర్చుకోవాలని వుందా?'' అతని కౌగిట్లో ఒదిగిందామె.

''ఊ...'' అంటూ ప్రణయావేశంతో ఆమెను గాఢంగా హత్తుకున్నాడతడు.

☆

